# సృష్టిలోంచి ఒక్కొక్క మెట్టుగా ప్రోగ్రాం -4

**డా. హ్యూగ్ రాస్** ఈరోజు John Ankerberg show లో సైన్సును బట్టి తమ క్రైస్తవ విశ్వాసాన్ని వదిలిన ప్రజలకు మేము తగిన జవాబులు చెప్పబోతున్నాము. సైన్సు పరిశోధనలను బట్టి, సృష్టిని గురించి బైబిలు చెబుతున్న వివరాలు నేటి సైన్సులో పొంతన లేకుండా ఉన్నావని మీరు తలంచవచ్చు. ఐతే ఈ ధారావాహికలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాలు మిమ్మల్ని క్రీస్తు విశ్వాసంలోకి నడిపిస్తాయని నిరూపిస్తాం. అంతేకాక, లేఖనాలకు, సైన్సుకు మధ్య అంగీకారం కుదరాలా అనే ప్రశ్నకు కూడా మేము ఈ కార్యక్రమంలో తగిన జవాబునివ్వబోతున్నాం.

**డాక్టర్ వాల్టర్ కైసర్:** కుదరాలి, ఎందుకంటే రెండిటి రచయిత ఒక్కడే. మీరొక ఇంజనీర్ నిర్మించిన భవనాన్ని చూసారనుకోండి, అదే వ్యక్తి నిర్మించిన మరో భవనాన్ని చూసి, మీరు, ఇది frank నిర్మించిన భవనమంటారు. ఎదుటి విశ్వాన్ని చూడండి. ఇది దేవుని నిర్మాణం. ఇది made in usa కాదు, దేవుడు నిర్మించినది. లేఖనాలను చూడండి, అవీ దేవుని వద్ద నుండి వచ్చాయి. ఇక్కడ, రచయిత ఒక్కడే, వివరణ చెప్పేవారు మారొచ్చు. అభిప్రాయబేధాలు రావచ్చు, సాక్ష్యం మాత్రం మారదు. సత్యం మారదు. సత్యం, అదే ప్రభువు వద్ద నుండి వస్తుంది.

**డా. హ్యూగ్ రాస్** ఈనాటి మన అతిధి Dr. Hugh Ross, ఖగోళశాస్త్రంలో Toronto University లో Ph.D ని పొంది, Doctorate తర్వాత Cal Tech లో రీసెర్చి చేసారు. ఇటీవలి గ్రంధం Navigating Genesis తో పాటు అనేక గ్రంధాలు రచించారు. హెబ్రీ పండితుడ్ Dr. Walter Kaiser కూడా మాట్లాడబోతున్నాడు. పాత నిబంధనలోనూ, హీబ్రూ బాషలోను ఇతడు ప్రపంచప్రఖ్యాత పండితులలో ఒకనిగా పరిగణించబడుతున్నాడు ఈ John Ankerberg ప్రత్యేక కార్యక్రమంలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాధారాలు, ఆదికాండం ఒకటీ, రెండు అధ్యాయాలకు ఏ విధంగా అనుగుణ్యంగా ఉన్నాయో వీరిక్కడ మాట్లాడుతుండగా తెలుసుకోండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. నేడు మరొక చక్కని అంశాన్ని చర్చిస్తున్నాం. నేటి మన అతిథి ఖగోళ శాస్త్రజ్ఞుడు Dr. Hugh Ross. ఒక ప్రశ్నతోటి దీన్ని ప్రారంభిస్తున్నాను. ఆ ప్రశ్న: సైన్సుకు బైబులుకూ మధ్య అనుగుణ్యత ఉండాలని మనం ఎదురుచూడాలా? మొదటిగా, దీన్ని గురించి బైబిలు ఏమని చెపుతున్నదంటారు? దేవుడు బైబిల్లో ఏమని చెప్పాడు? తర్వాత, Hugh లాంటి ఖగోళశాస్త్రజ్ఞులు ఈ అంశం విషయంలో దేనిని ఎదురుచూస్తున్నారు. అతడిప్పుడు దేన్ని గ్రహించాడు? నేనీరోజు అద్భుతమైన చర్చను, ప్రపంచ ప్రఖ్యాత, సువార్తికుడు హీబ్రూ బాషాపండితుడు, డాక్టర్ కైసర్ వీడియోతో ప్రారంభిస్తున్నాను. గతంలో డాక్టర్ కైసర్ తోను, Hugh తోనూ కొన్ని ప్రోగ్రాములు చేసాము. వారు మా చర్చలలో పాల్గొన్నారు. ఈ ప్రశ్న పలుమార్లు మా చర్చలలో వచ్చింది. మునుపు నేనడిగిన ప్రశ్నకు అతడు ఇప్పుడు జవాబు చెపుతాడు. ఇది చిన్న వీడియో. మీరు జాగ్రత్తగా వినాలి, గమనించండి.

"సైన్సునూ బైబిలునూ గురించిన మహాచర్చలోని దృశ్యాలు"

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మిమ్మల్ని అడుగుతున్నాను. బైబిలులోని సంగతుల్ని మనం సైన్సుతో పోల్చిచూసినప్పుడు, పొంతన ఉన్నదా లేదా అని పరీక్షించడం తప్పా? అసలు అనుగుణ్యత అనేది ఉండాలా? Walter?

డాక్టర్ వాల్టర్ కైసర్: తప్పకుండా ఉండాలి. ఎందుకంటే రెంటికీ రచయిత ఒక్కడే. మీరొక ఇంజనీర్ నిర్మించిన భవనాన్ని చూసారనుకోండి, అదే వ్యక్తి నిర్మించిన మరో భవనాన్ని చూసి, మీరు, ఇది frank నిర్మించిన భవనమంటారు. ఎదుటి విశ్వాన్ని చూడండి. ఇది దేవుని నిర్మాణం. ఇది made in usa కాదు, దేవుడు నిర్మించినది. లేఖనాలను చూడండి, అవీ దేవుని వద్ద నుండి వచ్చాయి. ఇక్కడ, రచయిత ఒక్కడే, వివరణ చెప్పేవారు మారొచ్చు. అభిప్రాయబేధాలు రావచ్చు, సాక్ష్యం మాత్రం మారదు. సత్యం మారదు. సత్యం, అదే ప్రభువు వద్ద నుండి వస్తుంది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : Hugh! Walter చెపుతున్న సంగతుల్ని వినడం ఎంతో ఆనందంగా ఉంది. ఖగోళశాస్త్రజ్ఞులైన మిమ్మల్నొక ప్రశ్న అడుగుతున్నాను. దీన్ని అంగీకరిస్తున్నారా?

డా. హ్యూగ్ రాస్ పూర్తిగా, దేవుడు మనకు ప్రకృతి గ్రంధాన్ని ఇచ్చాడు; ఆయనే బైబిలు గ్రంధాన్ని ఇచ్చాడు. తనను తాను వెళ్ళడించుకోడానికి దేవుడు రెండు పుస్తకాలనిచ్చాడని చూడగలము. ప్రకృతిని వివరించేందుకు

మనిషి చేస్తున్న ప్రయత్నమే సైన్సు అనే Walt తో నేనేకీభవిస్తున్నాను. లేఖన గ్రంధాన్ని వివరించేందుకు మానవుడు చేస్తున్న ప్రయత్నమే వేదాంతం. మానవ వివరణల వలన వీటిల్లో బేధాభిప్రాయాలు రావచ్చు. నిజంగా లేఖనగ్రంధానికి, ప్రకృతి గ్రంధానికి మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవు. ఎందుకంటే, రెండూ ఒకే దేవుని నుండి వచ్చాయి. సైన్సుకూ, వేదాంతానికి బేధాభిప్రాయాలున్న అంశాలను పరీక్షించినపుడు, ఇది, మన చేతిలో ఇప్పటికే లేని సత్యాలను కనుగొనడానికి చక్కని రాజమార్గాన్ని మనకు చూపిస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మేము, గత కార్యక్రమాలలో, ఈ రెండింటికీ పొంతన ఉన్నదని చూపించేందుకు ప్రయత్నించాం. నిజానికి, ఇక్కడ ఆదికాండం మొదటి అధ్యాయంలో ప్రజలందరి కోసం వ్రాయబడి ఉన్న సంక్లిష్టమైన ఆలోచనలు, సంగతులు అన్నీ పూర్తిగా వాస్తవాలేనని మీలాంటి ఖగోళశాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఐతే, అనుమానించేవారు వివిధ స్థలాల్లో కనిపించే ఒక అంశాన్ని ప్రశ్నిస్తున్నారు. అదేమిటంటే, బైబిలు ఈ మాటలు చెప్పిన నాలుగవ దినాన ఏంజరిగింది?

“పగటిని, రాత్రిని వేరు పరచునట్లు అకాశవిశాలమందు జ్యోతులు కలుగుగాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించునుగాకనియు, అవి జ్యోతులైయుండుననియు పలికెను”. ఆ ప్రకారమాయెను. దేవుడు రెండు గొప్ప జ్యోతులను, పగటిని ఏలుటకు పెద్దజ్యోతిని, రాత్రిని ఏలుటకు చిన్నజ్యోతిని చేసాడు. నక్షత్రాల్ని చేసాడు. భూమి మీద వెలుగిచ్చుటకు పగటిని, రాత్రిని ఏలుటకు, వెలుగును చీకటిని వేరుపరచుటకు వాటిని చేసెను. అది మంచిదని దేవుడు చూసెను. అస్తమయము, ఉదయము కలుగగా నాలుగవదినమాయెను. ఐతే, సైన్సుపరంగా ఇక్కడొక సమస్య ఉన్నట్లు కనిపిస్తున్నది, జగత్తుతోపాటు మన భూమికి సూర్య, చంద్ర నక్షత్రాలు కలగడానికి నాలుగు, ఐదు రోజులైతే ఇది సమస్యయే. దీనిని ఎలా వివరిస్తారు?

**డా. హ్యూగ్ రాస్** చూడండి, జాస్, బైబిలు దేవుని వాక్యం కాదని చెపుతూ అవిశ్వాసులు చూపిస్తున్న వాక్యాన్ని మీరు చెపుతున్నారు. జ్ఞానంలేని సైన్సు విషయాల్ని వారు చెపుతున్నారు. సూర్యుని వేడిలో మొక్కలు చచ్చిపోతాయా? సూర్యుని వేడి, వెలుతురు లేకుంటే మొక్కలు బ్రతకవు సూర్యాకర్షణ శక్తి లేకుంటే,

భూమి తన చక్రంలో పరిభ్రమించలేదు. మొదటి అధ్యాయంలోనే బైబిలు ఇలాంటి తప్పులు చెపితే, దాన్నెందుకు నమ్మాలంటారు.

ఐతే, బైబిలును వివరించేటప్పుడు మీరు పొరపాటుగా ఆలోచిస్తే పెద్ద తప్పు చేస్తారని గలీలియో చెప్పాడు. ఈ అంశంలో ఆదికాండం స్పష్టంగా ఉన్నది. ఆదికాండం 1:1, జగత్తును గురించి మాట్లాడుతున్నది. ఐతే, ఆదికాండం 1:2 జగత్తు పైనుండి దాని దృష్టిని మరల్చి భూమి ఉపరితలాన్ని గురించి చెపుతున్నది. కనుక ఆరురోజుల కథనాన్ని ఈ అంశంలోనుండి అర్థం చేసుకోవాలి. దేవుడు భూమి ఉపరితలంపై నుండి ఆకాశమేఘాల వైపుకి చూస్తున్నాడు. ఆరు రోజులకు ముందు చీకటి అగాధ జలములపై కమ్మి ఉన్నది. ఎందుకంటే ఈ వాతావరణంలో నుండి వెలుగు లోపలికి ప్రసరించదు. యోబు 37-39 ఈ ఆరురోజులకు సమాంతరం, మేఘాలు సముద్రజలాలపై కమ్ముకున్నందున చీకటిగా ఉన్నదని ఆ వాక్యం స్పష్టంగా చెప్తున్నది.

మొదటి దినాన, దేవుడు కాంతి చొరబడని వాతావరణాన్ని కొద్దిగా చొరబడేలా మార్చాడు. నాలుగవదినాన, దేవుడు సదా మబ్బులు కమ్మి, కాంతి కిరణాలు కొద్దిగానే చొరబడుతున్న వాతావరణాన్ని, ఆ నల్లని మేఘాలన్నీ విడిపోయి, ఆరురోజులకు ముందు దేవుడు సృష్టించిన సూర్య, చంద్ర నక్షత్రాలను, భూమి ఉపరితలంపైనున్న జీవులు మొదటిసారి చూడగలిగాయి. కనుక ఆదికాండం మొదటి అధ్యాయంలో చెప్పబడిన సంగతులకు, సైన్సు సిద్ధాంతాలకు ఎలాంటి విబేధాలు ఇక్కడ లేవు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : చూడండి, ఆదికాండం గ్రంథంలో ఇంత వివరంగా అంశం వివరించబడి ఉన్నదిగాని, అసలు సంగతి పలువురు క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు తెలియకపోవడం ఆశ్చర్యం. ఏడువందలమంది ప్రొఫెసర్లు, ఏడొందల మంది నాస్తికులు, లేక అవిశ్వాసులు, హాజరయ్యే మహాసభలకు మిమ్మల్ని ప్రసంగీకునిగా ఆహ్వానించి, ఈ సంగతులను గురించి వారి ఎదుట మాట్లాడమని చెప్పారు. ఇక్కడ

మనం విరామం తీసుకున్నప్పుడు, ఈ వాక్యభాగంలోని దేవుని మాటల్ని వారు అర్థం చేసుకుని చెప్పిన సంగతుల్ని మీరు నాతో చెప్పారు. ఇలాంటి మహాసభలలో జరిగిన సంగతుల్ని చెప్పండి.

**డా. హ్యూగ్ రాస్** నేను అనేక వందల నాస్తికులున్న సభలో ప్రసంగించినపుడు "మేము గతంలో ఎన్నడు ఇలాంటి సాక్ష్యాధారాలను వినలేదు. ఆదికాండం గురించి ఇలాంటి వివరాల్ని ఎన్నడూ వినలేదంటారు. తమ విశ్వాసాన్ని గురించిన మంచి సాక్ష్యాధారాలను తెలిపే సామర్థ్యం క్రైస్తవులకు లేదని నేను అనుకుంటున్నాను. సాధారణంగా వీరు దేవునికి వ్యతిరేకంగా వాదించరు. క్రైస్తవ విశ్వాసాన్ని మనం ప్రకటిస్తున్న విధానాన్ని ఈ నాస్తికులు వ్యతిరేకిస్తూ వాదిస్తున్నారు. ఐతే నేను చెపుతున్నాను, ఈ Cal Tech మహాసభలకు వచ్చిన ప్రజలెంతో నాటకీయంగా స్పందించారు. సభ ముగిసిన తర్వాత ప్రజలు నాతోటి చెప్పారు," ప్రజల నుండి ఇలాంటి స్పందనను మునుపెన్నడు చూడలేదు. ఇలాంటి చర్చల్లో ఇంతగొప్ప కృప దిగడం మేము చూడలేదు. ఎన్నో లోతైన అంశాలు మీరు బోధించారు. నా నాస్తికత్వంలో నాకు భద్రత లేదని వీరు తరచుగా చెప్పడం నేను విన్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : చూడండి, Hugh, మీరు చేసిన కొన్ని చర్చలను చూసాను, కొంత వ్యతిరేకత ఉన్న స్థలాలలో బోధించబడడం విన్నాను. వ్యతిరేకత అనగా ప్రేక్షకులలో అందరూ మీరు చెపుతున్న అంశాన్ని అంగీకరించలేదు. మీరు ప్రసంగించిన ఒక సదస్సుని గమనించాను. ముగ్గురు ప్రొఫెసర్లతో పాటు మీరు కూడా అక్కడ బోధించారు. మీరు ప్రసంగాన్ని ప్రారంభించి, బలంగాను ఐతే ఎంతో మృదువుగా సైన్సు సాక్ష్యాధారాలను వివరించారు. తర్వాత, వారందరు ఒకర్తో ఒకరు గోలగోలగా వాదించుకుంటూ, మీరు చెప్పిన దీన్ని వ్యతిరేకించారు. చివరలో ప్రశ్న, జవాబుల సమయంలో మీరు ప్రశ్నలు అడగమన్నప్పుడు, దాదాపు 90 శాతం ప్రేక్షకులు ప్రశ్నలు అడిగారు. ఇంకొంతసేపు మాట్లాడతామన్నారు. ఈ సదస్సుల్లో ప్రశ్నాజవాబుల సమయంలో ప్రేక్షకులు ముఖ్యంగా అడిగే సంగతుల్ని చెప్పండి.

**డా. హ్యూగ్ రాస్** సరే, ఆదాము పాపం ద్వారా మరణం లోకంలోకి ప్రవేశించిందని చెపుతున్న రోమా 5:12 వ వచనాన్ని గురించి ప్రశ్నిస్తుంటారు. ఐతే పాపము చేసినందున మరణం అందరికి ప్రాప్తించిందని ఆ వచనం చెపుతున్నది. పాపం ప్రాప్తించేంది మనుషులకు మాత్రమే. కుక్కలు, పిల్లులకు పాపంలేదు. అవులు పాపం చెయ్యవు. బొద్దింకలు పాపం చెయ్యవ్వు. మనుషులే పాపం చేస్తారు. మరణం అందరికీ సంప్రాప్తమయ్యింది. ప్రాణులన్నిటికీకాదు, మనుషులందరికి. కనుక ఏదేను వనంలో ఆదాము చేసిన పాపం వలన అందరికీ మరణం ప్రాప్తించింది, శారీరిక మరణం, మరియు ఆత్మీయమరణం. ఐతే ఈ వాక్యం వృక్షాల్నీ, జంతువుల్నీ గురించి చెప్పడంలేదనేది గమనించండి. అదే విధంగా, ఇదే అంశాన్ని గురించి చెపుతున్న మొదటి కొరింథీ 15వ

అధ్యాయం, స్పష్టంగా మానవులను గురించి మాత్రమే మాట్లాడుతున్నది. ఎందుకంటే మనకు ముందు మరణించిన వృక్షాలు, జంతువుల వలన మనం లబ్ధిపొందాం. వాటిల్లోంచి బొగ్గు, చమురు, సహజవాయువులు వస్తున్నాయి. సున్నపురాళ్ళు వస్తున్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మీరొక ప్రశ్నకు జవాబు చెప్పాలి. భూమి క్రింద పొరల్లో ఇవి ఎలా పేరుకుంటున్నాయి?

**డా. హ్యూగ్ రాస్** నిజమే. అధిక మోతాదులో పేరుకుంటున్నాయి. అధిక మోతాదులో పేరుకోకపోతే, ఈ భూగ్రహంపైన ఉన్నతమైన సాంకేతిక నాగరికత అభివృద్ధి చెందదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : భూమి క్రింద జీవపదార్థాలు పేరుకోడానికి చాలాకాలం పట్టి ఉంటుంది. దీనికి ఎన్నేళ్ళు పట్టి ఉంటుంది?

**డా. హ్యూగ్ రాస్** ఊ. భూమి యొక్క పైపొరక్రింద, కనీసం 76 quadrillion టన్ ల జీవ పదార్థాలు పేరుకుని ఉన్నాయి. సూర్యునిలోని సౌరశక్తిని పూర్తిగా వందశాతం ఉపయోగించుకున్నప్పటికీ, ఇంత అధికమోతాదులో జీవపదార్థాలు పేరుకోడానికి అనేక లక్షల సంవత్సరాలౌతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, ఇక అభ్యంతరమేమిటి? దీన్లో సమస్య ఏమిటి? ఆదాము పాపము చేయడానికి ముందు జంతువులు చనిపోకుండా ఉన్నదానికి సంబంధం ఏమిటి?

**డా. హ్యూగ్ రాస్** మానవులమైన మనం, ఈ జంతువులతో మానసికంగా, బలంగా కలిసిపోవడమే దీనికి కారణమై ఉంటుంది. యోబు చెపుతున్నట్లు, మనల్ని గురించీ, దేవుని గురించీ నేర్పించడానికి దేవుడు జంతువులనిచ్చాడనే సంగతి మనం గుర్తించడంలేదు. మనతో కలిసేలా జంతువులు రూపొందించబడినట్లు దేవునితో కలిసేలా మనం రూపొందించబడ్డాం. మన పాపము, దుర్మార్గాల వలన ఈ జంతువులు మన వైపుకుకా మరొక వైపుకు పరిగెత్తుతున్నట్లుగా, మన పాపం, దుర్మార్గాల వలన మనం దేవుని వైపుకు కాక మరోవైపుకు పారిపోతున్నాం. అవి దేవుని సేవించేందుకు సృష్టించబడినట్లుగా, మనం దేవుని సేవించేందుకు సృష్టించబడినాము. దేవుడు మనతో పెట్టుకోవాలనుకుంటున్న సంబంధాన్ని మనం అర్థం చేసుకోడానికే, మానవులకు, మనసున్న ఈ జంతువులకు మధ్య బలమైన మానసిక బంధాన్ని పెంచుకోడానికి కావాల్సిన సామర్థ్యాన్ని ఆయన మనలో కలుగజేసాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఇక్కడ అసంబద్ధత ఉన్నదని కొందరు చెపుతున్నారు. దేవుడు సమస్త వృక్షజాతులను జంతువులను, ఇతర జీవులనన్నిటిని సృష్టించి ముగించిన తరువాత, అది మంచిదని ఆయన చెప్పినట్లుగా ఆదికాండం మొదటి అధ్యాయం, రెండవ అధ్యాయం చెపుతున్నది. జంతువులు చస్తూ, శవాల్ని తింటూ, తన్నుకుంటూ ఉంటే, మంచిదిగా ఎలా ఉంటుంది?

డా. హ్యూగ్ రాస్ పలుమార్లు ఆదికాండం మొదటి అధ్యాయం దైవ సృష్టి మంచిగా ఉన్నదన్నది. అది మంచిగా ఉన్నదంటూ అధ్యాయం ముగుస్తున్నది. ఐతే క్రైస్తవ్యంలోని ప్రత్యేకత, ఇది సృష్టిలో రెండు రకాల నమూనాగా ఉన్నది. కీడునూ, వేదననూ నిర్మూలించేందుకు దేవుని చేతి ఆయుధంగా జగత్తును నిర్మించాడు, అదే సమయంలో మానవ చిత్తం వెల్లడి చేయబడేలా విడుదల అవుతున్నది. కీడు, వేదనలు ఓడింపబడి నిర్మూలింపబడగానే, ఈ కీడూ, వేదనలు ఎన్నడు నిలిచి ఉండలేని నూతన సృష్టిలోకి, దేవుడు ఇష్టపడే మానవుల్ని పంపిస్తాడు. కనుక ఇది చాలా మంచి సృష్టి, లోపాలు లేని సృష్టి అని చెప్పగలను. కీడునూ, వేదనను దేవుడు శాశ్వతంగా తొలగిస్తున్నాడు. ఐతే ఈ సృష్టి కడపటి సృష్టికాదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఐతే ఈ సంగతులకు సంబంధించిన ఒక్క ప్రశ్న ఏమిటనగా, ఆదాము పాపానికి ముందే జంతువులు చనిపోతే, లోకపాపములకు విలువ చెల్లిస్తూ యేసుక్రీస్తు సిలువపై మరణించిన దానిని ఇది బాధిస్తుందా? పాప పరిహారబలిని ఇది బాధిస్తుందా? ఈ ప్రశ్నకు జవాబు చెప్పమని సుప్రసిద్ధ హిబ్రూపండితుడు Dr.Walter Kaiser ను, నేను గతంలో జరిగిన ఒక కార్యక్రమంలో అడిగాను. మీరీ వీడియోను చూడండి. చూపించండి.

"సైన్సునూ, బైబిలునూ గురించిన మహా చర్చ"లోని దృశ్యాలు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఆదాము, పాపము చేయడానికి ముందు లోకములో మరణమున్నదా? లేక ఆదాము పాపం వలన మానవులకే కాక వృక్షాలకు, జంతువులన్నిటికీ మరణం ప్రాప్తించిందా అనే అంశాన్ని చర్చిస్తున్నాం. ఇప్పుడు ఈ అంశాన్ని గురించి మరింత లోతుగా పరిశీలిస్తే, సృష్టి దినానికి ఇరవైనాలుగు గంటలు అనే వారు. ఆదాము పాపం చేయడానికి ముందునుండే లోకంలో మరణము ఉన్నదని, ప్రజలు చెప్పినట్లయితే, పాప పరిహారార్థబలినిది బాధిస్తుందంటున్నారు. హెబ్రీ 9:22 ను చూపిస్తున్నారు. "ధర్మశాస్త్రం ప్రకారం సమస్తం రక్తము చేత శుద్ధి చేయబడుననియు, రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు.. చెప్పవచ్చును". మరి, Hugh, ఆదాము పాపమునకు ముందే, లేక ఆ తరువాత కూడా ఒక జంతువు

చనిపోతే, యేసు మన పాపవిమోచనార్థం చేసిన పనినీ, మోషే పాత నిబంధనలో చెప్పిన సంగతుల్నీ ఇది బాధిస్తుందని కొందరు ఎందుకు తలుస్తున్నారో చెప్పండి.

డా. హోగ్ రాస్ వారు, హెబ్రీ తొమ్మిదీ, పది అధ్యాయాలను విస్తరించి చెపుతున్నారు. ఆ వాక్యం, రక్తం చిందింపబడితేనే పాప క్షమాపణ కలుగునని చెపుతున్నది. ఐతే ఇప్పుడు చిందింపబడిన రక్తమంతా పాపవిమోచన కలిగిస్తుందని చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : నిజమే, ఐతే క్రీస్తు రక్తం చిందించకపోతే మనకు పాప క్షమాపణలభించదు. అందువలన చిందించబడిన రక్తమంతా పాప క్షమాపణనిస్తుందని తలంచకూడదు.

డా. హోగ్ రాస్ జంక ముళ్లపొదలలోంచి వెళ్తుండగా దాని చర్మానికి ముల్లుగీసుకుని, కొద్దిగా రక్తం వస్తే అది పాప క్షమాపణకు దారితీస్తుందని మనము అనుకోకూడదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ అంశాన్ని మరింత వివరించండి.

డాక్టర్ వాల్టర్ కైసర్: సరే, ఇది నిజంగా విచిత్రమైన వాదం. ఎందుకంటే ఇది యుక్తమైనదిగా కనపడటంలేదు. ఇక్కడ హెబ్రీ తొమ్మిదీ, పదీ అధ్యాయాలు, యేసు క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వాన్ని, ఆయన స్వరూపమున రూపొందించబడిన ప్రజల ఆధ్యాత్మిక మరియు శారీరక మరణాన్ని గురించి మనకు వివరించి చెప్పడానికి ఈ అధ్యాయాలు ప్రయత్నిస్తున్నాయి. ఎద్దుల, మేకల రక్తం పాపమును పరిహరించలేదని అతడు చెపుతున్నాడు. ఇది హెబ్రీ 10:2-4 లో ఉంది. బలి రక్త పాపాన్ని పరిహరిస్తుందని పాత నిబంధన కూడా చెప్పలేదు.

దేవుని మాట వలన మాత్రమే పాత నిబంధనలోంచి పాపం తొలగించబడిందనేదే ఇక్కడ ముఖ్యాంశం. ఒక ప్రాణికి బదులుగా మరో ప్రాణిని, మరో జంతువును బలిగా అర్పించడం. ఐతే జంతువు చావులేనిది కాదు ఐతే జంతువును బలి అర్పించేపని, మళ్ళీ మళ్ళీ పలుమార్లు చేస్తూనే ఉండాలి. యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి, ఒకేసారి శ్రమపడి తన రక్తాన్ని చిందించాడు. సాధారణంగా రక్తాన్ని, ఒకరిలో నుండి మరొకరికి ఎక్కించడం గురించి తలుస్తుంటాం. ఐతే ఈ రక్తం నేలపైన చిందించబడిన రక్తం. కనుక రక్తం ఇక్కడ మరణానికి,

బల్యర్పణకు, మనకు మారుగా మరణించడానికి సమానం. కనుక యేసుక్రీస్తు తన రక్తాన్ని స్త్రీపురుషులందరి కోసం చిందించినప్పుడే వారికి నిత్యజీవము లభిస్తుందని ఈ ప్రజలు గట్టిగా వాదిస్తున్నారు. ఐతే ఈ వాదాన్నే మరింత సాగదీసి జీబ్రాలకు, ఏనుగులకు, పులులకు కూడా రక్షణ కావాలని అవి కూడా రక్తం చిందించాలని చెప్పడం కుదరదనుకుంటున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : వచనంలేదు.

**డాక్టర్ వాల్టర్ కైసర్:** దీనికి ఆధారంగా ఏ వచనము లేదు. మనుషుల్లాగే రక్తం చిందించడం ద్వారా జంతువులు రక్షణ పొందుతాయని బైబిల్లో ఏ వాక్యమైనా చెపుతున్నట్లయే, నా అభ్యంతరాలన్నిటినీ వెనుకకు తీసుకుంటాను. ఆ వచనం దొరకనంత వరకు దీన్ని ఒప్పుకోను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, Hugh, జంతువులు రక్తం చిందించడమే ముఖ్యమని కొందరు తలుస్తుంటారు. దీనిని లేఖనాల తోటి పోలుస్తూ, జంతువులపై తమ భావాలతో దీన్ని కలుపుతారు. ఈ రెండు రకాల అభిప్రాయాల్ని వివరించండి. Dr. Kaiser మునుపే చెప్పిన అంశాలలోని సంగతులను వివరించండి.

డా. హోగ్ రాస్ Kaiser చెప్పిన మాటలకు ఆదాము మొదటి పాపి కాదనే అంశాని జోడించవచ్చు. మొదట పాపం చేసినది సాతాను. పాపం లోకంలోకి వస్తుందని సృష్టించడానికి ముందే దేవునికి తెలుసునని చెప్పవచ్చు. తిమోతి గ్రంధంలో, మనం ఇప్పుడు అనుభవిస్తున్న దేవుని కృప, కాలము ప్రారంభమవడానికి ముందే ఏర్పాటుచేయబడి ఉన్నదనే వాక్యాన్ని చూడగలము. కనుక లోకాన్ని సృష్టించడానికి ముందే తన కృప అవసరమౌతుందని దేవునికి తెలుసు. పాపాన్ని ఎదురుచూసి ముందుగానే పాపాన్ని మనసులో ఉంచుకుని సృష్టిని రూపొందించాడు. ఆదాము పాపం చేసినప్పుడు నీనిమిత్తం నేల శపించబడియున్నదన్నాడు. దేవుడు ప్రకృతి శాస్త్రపు నిబంధనల్ని మార్చలేదు. ముందువలే భూమిలోనుండి పంటరాదని చెప్పాడు. ఎందుకంటే నీవు భూమిని విపరీతంగా వాడుకుంటావు. జంతువులను, వృక్షాలను అలాగే వాడుకుంటావు. కనుక దానిలో ఉత్పత్తులు ఉండవు, దేవుడులో కొన్ని సృష్టించినప్పటి నుండి దేవుడు అంత్యదినాన వచ్చి కీడును తొలగించేదాకా, ప్రకృతి శాస్త్రపు నిబంధనలు మారవని ఏడుమార్లు చెప్పబడి ఉన్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఆదాము పాపం చేయడానికి ముందు జంతువుల వేదన బాధలను బట్టి, 'మంచిది' అనే మాట మీకు తప్పుగా కనిపిస్తున్నదా?

**డా. హ్యూగ్ రాస్** కనిపించడంలేదు, ఎందుకంటే, ఇంతకంటే మంచి సృష్టి దీని స్థానంలోకి రాబోతున్నదని దేవుడన్నాడు, దేవుడు మళ్ళీ మనల్ని ఏదేను వనానికి తీసుకురాడు. దేవునితో నిత్యత్వాన్ని గడపాలని నిర్ణయించుకున్న వారికి ఆ వనాన్ని మించి మెరుగైన దానిని ఆయన ఇవ్వబోతున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఔను. సృష్టిని గురించిన సైన్సు సాక్ష్యాధారాలను వింటున్న ప్రజలకు ఈ సువార్త సందేశాన్ని కొంచెం క్లుప్తంగా చెప్పగలరా?

**డా. హ్యూగ్ రాస్** ఊ! మనం ఏదేను వనంలో ఉన్నాం. మనలో ఏ పాపంలేదు. మన సృష్టికర్తపై తిరగబడాలని నిర్ణయించాం. ఐతే దేవునికొక ప్రణాళిక ఉన్నది. పతనమైన మానవాళి ఆయనపై ఎన్నడూ తిరగబడకుండా చేసి, ఐననూ వారి ఊహాస్వాతంత్ర్యం అధికం చెయ్యాలని ఆయన ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసి ఉంచాడు. మన ఆలోచనల్ని స్వేచ్ఛగా వెల్లడించకుండా ప్రకృతి శాస్త్రసూత్రాలు అడ్డుకుంటున్నాయి. ఈ సృష్టిలో మన శక్తికి మించిన ప్రేమను చూపించాలని దేవుడు కోరుతున్నాడు. ఐతే మొదట పాపాన్ని జయించాలి, దేవుని ప్రియ కుమారుడు ఈ లోకానికి దిగి వచ్చి సిలువపై తనను తాను బలిగా అర్పించుకున్నందున, మనం కోరుకుంటే, మన సొంత మానవప్రయత్నంతో అందుకోలేని పరిపూర్ణతను అందుకోడానికి అవకాశం ఏర్పడింది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ప్రియులారా, ఈ కార్యక్రమాన్ని చూస్తున్న మీరందరు, దేవుడు మనకు చెపుతున్న సంగతుల్ని అర్థం చేసుకుంటారని, సైన్సు పరిశోధనలకు బైబిలు సంగతులను మీరు ఆలోచించగా, ఇవి రెండూ చక్కని పొంతన కలిగి ఉన్నాయని తెలుసుకుని మీ విశ్వాసం బలపడుతుందని ఆశిస్తున్నాను.

మన ప్రోగ్రాములకు హాజరైనందుకు Hugh కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇంత జ్ఞానం కలిగి ఉన్నా మీరెంతో తగ్గింపు గుణం కలిగి ఉండటం ఆశ్చర్యకరం. అందరూ అద్భుతమైన అంశాల్ని తెలుసుకున్నారని నమ్ముతున్నాను. మీరిక్కడ మాట్లాడినందుకు కృతజ్ఞతలు.

**డా. హ్యూగ్ రాస్** చాలా సంతోషం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ప్రియులారా! ఈ 8 ప్రోగ్రాముల్లోని సమాచారాన్ని అందుకొనేందుకు ఏంచెయ్యాలో ఈ ట్యూస్ లోనే ఉండి తెలుసుకోండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org